మరో ప్రజా సంకల్పం

సోమవారం, 23 నవంబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 4

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.



లోకేశ్.. జలసిల్ రెడీగా పెట్టుకో!

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Lands - M/s. Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., - Allotment of the land to an extent of Acs.50.04 cts covered in Sy. Nos. 34, 43 to 47 of Krishnampalem village, Rambilli Mandal, Anakapalli District, in favour of M/s. Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., at Krishnampalem Village, towards setting up of Manufacturing and distribution facility of non-alcoholic Beverage - Orders - Issued.

INDUSTRIES & COMMERCE (INFRA) DEPARTMENT

G.O.Ms.No.19 — Dated:07.02.2024. Read the following:

1. From the Authorized Signatory, M/s Hindustan Coca-Cola Beverages Pvt. Ltd., Letter dt:04.05.2023 and 17.05.2023.
2. G.O.Rt.No.515, Agriculture & Cooperation (Makg.III) Dept., dt.20.07.2023.
3. From the COI, A.P., Single e-file No.INC02-21045/33/2023-I&I-I DOI, (C.No.2109528), dt.02.01.2024.
4. Minutes of the State Investment Promotion Board (SIPB) meeting held on 30.01.2024.

2024 ఫిబ్రవరి 7: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో హిందుస్థాన్ కోకాకోలాకు 50.04 ఎకరాల భూమి కేటాయిస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో. (G.O.Ms.No.19)

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Industrial Promotion – M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) proposes to setup an Integrated solar PV module manufacturing facility along with in-house Float glass manufacturing facility at Ramayapatnam, SPSR Nellore District – Extending a special package of incentives under Mega Project Category - Orders- Issued.

INDUSTRIES AND COMMERCE (P&I) DEPARTMENT

G.O.MS.No.66 — Dated: 15-09-2022. Read the following.

1. From M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) dated 27.07.2022
2. Minutes of State Investment Promotion Committee meeting held on 29.08.2022
3. Minutes of State Investment Promotion Board meeting held on 09.09.2022.

2022 సెప్టెంబరు 15: రామాయపట్నం ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తూ వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో. (G.O.Ms.No.66)

కంపెనీలు తెచ్చిందెవరు? క్రెడిట్ చోరుడెవరు?

> పరిశ్రమలు, పెట్టుబడులు విషయంలో మంత్రి లోకేష్ మరోసారి పప్పులో కాలేశారు. మ్యాప్ పెట్టి మరీ దొరికిపోయాడు. లోకేష్ ట్వీట్‌కు వైయస్సార్‌సీపీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. వైయస్ జగన్ సీఎంగా ఉండగా, వైయస్సార్‌సీపీ పాలనలో తెచ్చిన కంపెనీలు, ఉత్పత్తి ప్రారంభించిన సంస్థలనూ లోకేష్ తన ఖాతాలో వేసుకుని క్రెడిట్ చోరీకి పాల్పడిన తీరును ఆధారాలతో సహా ఎండగట్టింది.

మ్యాప్ చూపించావు.. జీవోలు చూపించవా?

జగన్ హయాంలో ఇండోసోల్‌కు ప్రోత్సాహకాలు, కోకాకోలాకు భూమి

- ఇండోసోల్‌కు 2022 సెప్టెంబరు 15నే ప్రత్యేక ప్యాకేజీ
- రామాయపట్నం సోలార్ ప్రాజెక్టుకు సాక్ష్యం జీవో నంబరు 66
- హిందుస్థాన్ కోకాకోలాకు 2024 ఫిబ్రవరి 7నే భూ కేటాయింపు
- రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో 50.04 ఎకరాలు
- జేఎస్‌డబ్ల్యూ నుంచి శ్రీ సిమెంట్ దాకా జగన్ హయాంలోనే
- తేదీలతో సహా ఒప్పందాలు, ప్రాజెక్టు ఫైళ్లు బయటపెట్టాలి
- రెండేళ్లలో 837 మిలియన్ యూనిట్లు తగ్గిన డిస్కంల విద్యుత్ విక్రయాలు
- రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో రెండేళ్ల పెరుగుదల 0.73 శాతమే
- నిరుద్యోగంలో ఏపీ నాలుగో స్థానం నుంచి రెండో స్థానానికి..
- ఏ కంపెనీ ఎంత పెట్టుబడి పెట్టింది? ఎంతమందికి ఉద్యోగాలిచ్చింది?

జీవోలు.. తేదీలు ఏం చెబుతున్నాయి?



ఒక జీవోపై తేదీ 2022 సెప్టెంబరు 15. మరో జీవోపై తేదీ 2024 ఫిబ్రవరి 7. మొదటిది రామాయపట్నంలో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చిన ఉత్తర్వు. రెండోది అనకాపల్లి జిల్లాలో హిందుస్థాన్ కోకాకోలాకు 50.04 ఎకరాలు కేటాయించిన ఉత్తర్వు. రెండూ జగన్ ప్రభుత్వ హయాంలోనే వెలువడ్డాయి. పరిశ్రమల మ్యాప్‌ను చూపిస్తూ 'ఇదీ మా ట్రాక్ రికార్డు' అంటూ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనకు వైయస్సార్‌సీపీ ఈ రెండు పత్రాలతో ఘాటైన బదులిచ్చింది. ఏ కంపెనీ ఎప్పుడు ముందుకొచ్చింది, ఏ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంది, కూటమి వచ్చాక కొత్తగా ఏం సాధించింది అనే వివరాలను తేదీలతో సహా ప్రజల ముందుంచాలని సవాల్ విసిరింది.

- మిగతా 2లో

లోకేశ్.. జలసిల్ రెడీగా పెట్టుకో!



జేఎస్‌డబ్ల్యూ నుంచి శ్రీ సిమెంట్ వరకు.. ఫైళ్లు తెరుద్దామా?

లోకేశ్ చూపిన మ్యాప్‌లోని జేఎస్‌డబ్ల్యూ, బ్రూక్‌ఫీల్డ్, ఏఎం గ్రీన్, రెన్యూ పవర్, శ్రీ సిమెంట్ వంటి సంస్థలు కూడా జగన్ హయాంలోనే రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి నిర్ణయాలు తీసుకున్నాయని వైయస్సార్‌సీపీ పేర్కొంది. గుంటూరు జిల్లాలో రూ.1,500 కోట్లతో సిమెంట్ కర్మాగారం ఏర్పాటు చేయాలన్న శ్రీ సిమెంట్ ప్రతిపాదనను ఉదాహరణగా చూపింది. ఒక పరిశ్రమకు తొలి ఒప్పందం ఒక ప్రభుత్వ హయాంలో జరగవచ్చు. తర్వాతి ప్రభుత్వం పనులు వేగవంతం చేసి ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చేయవచ్చు. ఎవరి కృషి ఎంతో తేల్చడానికి తొలి ఒప్పందం, భూ కేటాయింపు, నిర్మాణం, ఉత్పత్తి ప్రారంభం జరిగిన తేదీలు చాలు. లోకేశ్ ఆ వివరాలను కంపెనీల వారీగా విడుదల చేస్తారా?


GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Industrial Promotion – M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) proposes to setup an Integrated solar PV module manufacturing facility along with in-house Float glass manufacturing facility at Ramayapatnam, SPSR Nellore District – Extending a special package of incentives under Mega Project Category - Orders- Issued.

INDUSTRIES AND COMMERCE (P&I) DEPARTMENT

G.O.MS.No.66

Dated: 15-09-2022.
Read the following.

1. From M/s Indosol Solar Pvt. Ltd. (ISPL) dated 27.07.2022
2. Minutes of State Investment Promotion Committee meeting held on 29.08.2022
3. Minutes of State Investment Promotion Board meeting held on 05.09.2022.

ఇండోసోల్ ఫైలు తెరిస్తే.. జూలై నుంచి సెప్టెంబరు వరకు ప్రతి తేదీ ఉంది!

నెల్లూరు జిల్లా రామాయపట్నంలో సోలార్ పీవీ మాడ్యూళ్లతో పాటు వాటికి అవసరమైన ఫ్లోట్ గ్లాస్‌నూ ఒకేచోట తయారు చేసేందుకు ఇండోసోల్ ముందుకొచ్చింది. ఆ ప్రతిపాదనపై అప్పటి ప్రభుత్వం ఏం చేసిందో జీవో నంబరు 66లోనే ఉంది. 2022 జూలై 27న కంపెనీ లేఖ ఇచ్చింది. ఆగస్టు 29న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సెప్టెంబరు 5న పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమయ్యాయి. సెప్టెంబరు 15న పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీకి ఉత్తర్వులిచ్చింది. మెగా ప్రాజెక్టుగా పరిగణించి రాయితీలు ఇచ్చే దశకు ఈ ఫైలు 2022లోనే చేరింది. మరి కూటమి హయాంలో ఈ ప్రాజెక్టు ఏ దశ నుంచి ఏ దశకు వెళ్లింది? మంత్రి తన ప్రగతి పద్దులో చూపాలి.

కోకాకోలాకు భూమి ఇచ్చిందెప్పుడు?

అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెంలో పానీయాల తయారీ, పంపిణీ కేంద్రం కోసం హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ 2023 మేలో ప్రభుత్వానికి రెండు లేఖలు రాసింది. 2024 జనవరి 30న రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. ఫిబ్రవరి 7న పరిశ్రమల శాఖ జీవో నంబరు 19 జారీ చేసింది. కృష్ణంపాలెంలో సర్వే నంబరు 34తో పాటు 43 నుంచి 47 వరకు ఉన్న భూముల్లో కంపెనీకి కేటాయించిన విస్తీర్ణం 50 ఎకరాల 4 సెంట్లు. ఊరు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వరకు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులో ఉన్నాయి. ఆ భూమిపై తర్వాత ఎంత పెట్టుబడి వచ్చింది? తయారీ ఎక్కడి వరకు వచ్చింది? స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు దక్కాయి? ఈ వివరాలూ మ్యాప్ పక్కనే పెడితే ప్రాజెక్టు పూర్తి కథ ప్రజలకు తెలుస్తుంది.

Brookefield


Khaleej Times
VOICE OF THE UAE. SINCE 1978
FOREX GOLD
World GCC Asia Supplements
HOME / WORLD / ASIA
India: Andhra Pradesh signs MOUs for projects of over Rs13 trillion
The energy sector, received Rs9 trillion in investments, which will translate into around 180,000 jobs
PUBLISHED: MON 6 MAR 2023, 8:45 PM
BY: A STAFF REPORTER
Chairman of ZR Power Holdings, MD of Brookfield Investments, Arpit Agarwal, and Honourable Chief Minister of Andhra Pradesh, Jagan Mohan Reddy, had a fruitful discussion regarding future investments in Andhra Pradesh, in building key infrastructure projects together, and investments into IT sector, in association with Guardian Data Centres – a group company of ZR Power Holdings.
The Government of Andhra Pradesh has entered into 352 MOUs with various organisations to execute projects of Rs13.05 trillion.

AM Green


The Indian EXPRESS
HYDERABAD
This is an archive article published on August 23, 2023
Premium
Andhra CM Jagan Mohan Reddy lays foundation stones for 5,134-M projects in renewable energy sector
The chief minister releases a white paper on investment opportunities in the state's green hydrogen sector.
Written by: Sreenivas Janyala
3 min read Hyderabad Aug 23, 2023 10:41 PM IST
Andhra CM Y S Jagan Mohan Reddy said that pump-storage power projects were environment-friendly and would reduce dependence on fossil fuels. (Express Photo)
Andhra Pradesh Chief Minister Y S Jagan Mohan Reddy on Wednesday virtually laid foundation stones for three renewable energy projects aimed at producing 5,314 MW of power.
The chief minister said the projects would help Andhra Pradesh become number one in green energy. He laid foundation stones for a 2,300 MW solar power project to be set up by Greenko Group at Junuthala village in Owk mandal, 700 MW solar and 314 MW wind power plants to be set up by AM Green Energy at Kandikayapalle village in Panyam mandal, and 1,000 MW solar and wind power projects each to be set up by Ecoren Energy at Muddavaram village in Bethamcherla mandal.

పరిశ్రమల జోరు అంటున్నారు.. విద్యుత్, ఆదాయం లెక్కలేమంటున్నాయి?

2023-24లో రాష్ట్ర డిస్కంలు 71,722 మిలియన్ యూనిట్ల విద్యుత్ విక్రయించాయి. 2025-26లో విక్రయాలు 70,885 మిలియన్ యూనిట్లకు తగ్గాయి. అదే వ్యవధిలో విద్యుత్ డిస్పాచ్ కూడా 79,758 నుంచి 78,546 మిలియన్ యూనిట్లకు దిగింది. ఇక రాష్ట్ర సొంత పన్ను ఆదాయం రూ.85,922.36 కోట్ల నుంచి రూ.86,552.65 కోట్లకు చేరింది. అంటే రెండేళ్ల వ్యవధిలో పెరిగింది రూ.630.29 కోట్లు. మొత్తం పెరుగుదల 0.73 శాతం.

Renew Power


Sumant Sinha • 3e et +
Founder, Chairman & CEO, ReNew | TIME100 Climate Leader | ...
3 an(s) •
+ Suivre
A favourable business environment, with a focus on attracting investments, promoting entrepreneurship, and creating job opportunities — Andhra Pradesh offers several advantages to investors.
The state has a vision to make itself a gateway to Southeast Asia by 2050 and emerge as a preferred global destination for investments.
Thank you, Chief Minister YS Jagan Mohan Reddy for a productive discussion yesterday at the curtain raiser of the Andhra Pradesh Global Investors Summit.
Afficher la traduction

మ్యాప్‌లో కంపెనీ పేరు.. నియామక పత్రంపై పేర్లు ఎప్పుడు?

2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నిరుద్యోగ రేటు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉండగా, రెండో త్రైమాసికానికి రెండో స్థానానికి చేరిందని వైయస్సార్‌సీపీ పేర్కొంది. పెట్టుబడులపై ఇంత ప్రచారం చేస్తున్న ప్రభుత్వం ఉపాధిపై కూడా అంతే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. కృష్ణంపాలెంలో భూమి తీసుకున్న కంపెనీ ఎంతమందిని పనిలోకి తీసుకుంది? రామాయపట్నంలో ప్రోత్సాహకాలు పొందిన ప్రాజెక్టు ద్వారా ఎన్ని కుటుంబాలకు ఉపాధి దక్కింది? ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు కావాల్సిన జవాబులు ఇవే. లోకేశ్.. మ్యాప్‌లో పెట్టిన ప్రతి కంపెనీ పేరు పక్కన తొలి ఒప్పందం తేదీ, ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడి, ఇచ్చిన ఉద్యోగాల సంఖ్య కూడా పెట్టాలని వైయస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. అప్పుడు మీ ట్రాక్ రికార్డుకు మార్కులు ప్రజలే వేస్తారని స్పష్టీకరించింది.

Shree Cement


Search Hyderabad 30°C Weather News
THE HINDU
HOME / NEWS / INDIA / ANDHRA PRADESH
Shree Cement to set up ₹1,500-cr. cement factory in Guntur dist.
Plan to complete project in 24 months
Published - December 20, 2021 11:23 pm IST - GUNTUR
STAFF REPORTER
A delegation of Shree Cement led by its MD H.M. Bangur and JMD Prasanth Bangur called on Chief Minister Y.S. Jagan Mohan Reddy on Monday and held discussions on setting up a greenfield cement plant at Pedagarlapadu village in Dachepalli mandal of Guntur district with an estimated investment of ₹1,500 crore.
During the meeting at the camp office near here on Monday, Mr. Jagan Mohan Reddy said Andhra Pradesh is the best destination for investments and also explained about the incentives being given to the industries sector in the State.
Shree Cement has cement manufacturing and allied sector plants in nine States and will be setting up its first plant in Andhra Pradesh. It has been planned to complete the project in 24 months.

నామినేషన్ పత్రాలు లాక్కున్న కూటమి వర్గీయులు



కడప జిల్లా: జమ్మలమడుగు నియో జకవర్గం కొండాపురం మండలం సంకెపల్లి పంచాయతీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సర్పం చ్ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్తున్న అభ్యర్థుల నుంచి కూటమి వర్గీ యులు నామినేషన్ పత్రాలను లాక్కున్నారని వైయస్ఆర్సీపీ వర్గాలు పేర్కొన్నాయి.
నామినేషన్ ప్రక్రియను అడ్డుకునేలా అభ్యర్థుల పత్రాలను లాక్కోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని వైయస్ఆర్సీపీ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎన్నికల అధికారులు, పోలీసులు వెంటనే స్పందించి అభ్యర్థులకు రక్షణ కల్పించి నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.

తాడిపత్రిలో కొనసాగుతున్న జేసీ వర్గీయుల దాష్టీకం

సర్పంచ్ అభ్యర్థి వాహనానికి నిప్పు.. మాజీ ఎంపీటీసీపై దాడి



అనంతపురం: తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. తాడిపత్రి మండలం దిగువపల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని భావిస్తున్న సంగటి విజయలక్ష్మికి చెందిన బొలెరో వాహనానికి టీడీపీ వర్గీయులు నిప్పు పెట్టారని వైయస్ఆర్సీపీ వర్గాలు పేర్కొన్నాయి. ఘటన సమయంలో పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని ఆరోపించారు. మరోవైపు బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి గ్రామంలో వైయస్ఆర్సీపీ మాజీ ఎంపీటీసీ నాగయ్యపై గత రాత్రి టీడీపీ వర్గీయులు దాడి చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఒంటరిగా వెళ్తున్న నాగయ్యను అడ్డుకుని దాడికి పాల్పడ్డారని, ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఈ ఘటనకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనతో చెన్నంపల్లి గ్రామంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం గ్రామంలో పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతోంది.

నామినేషన్‌కు వెళ్లే వేళ వైయస్ఆర్సీపీ నాయకుల అరెస్ట్

మూడు రోజులుగా నామినేషన్‌కు అడ్డంకులు



మాచవరం: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలం మల్లపోలు గ్రామంలో వైయస్ఆర్సీపీ నాయకులపై పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. వైయస్ఆర్సీపీలో చురుగ్గా రాజకీయాల్లో ఉన్నందుకు గత మూడు రోజులుగా పోలీసులు తమను తిప్పుతూ నామినేషన్ దాఖలు చేయకుండా అడ్డుకుంటున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. నామినేషన్ దాఖలు చేసేందుకు చివరి రోజు కావడంతో చుక్కా రాజకుమార్, గంటెల బొర్రయ్య నామినేషన్ కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఉదయం 8.30 గంటలకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని తీసుకెళ్లారని వైయస్ఆర్సీపీ వర్గాలు తెలిపాయి. నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకునేందుకే పోలీసులు ఇలా వ్యవహరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జమ్మలమడుగులో పోలీసుల హైడ్రామా

- కోర్టు ఆదేశాలు ఉన్నా అభ్యర్థులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలింపు



వైయస్ఆర్ జిల్లా: జమ్మలమడుగు నియోజకవర్గంలో పోలీసుల తీరుపై వైయస్ఆర్సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎర్రగుంట్ల మండలం పెద్దన్నపాడు, వలసపల్లె గ్రామాలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ముద్దనూరు పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడే నిర్బంధించినట్లు వైయస్ఆర్సీపీ నేతలు తెలిపారు.
నామినేషన్లు దాఖలు చేసేందుకు కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా ముద్దనూరు, ఎర్రగుంట్ల పోలీసులు అభ్యర్థులను అరెస్ట్ చేశారని వారు పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియను అడ్డుకునేలా పోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో పోలీసులు కూటమి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని వైయస్ఆర్సీపీ నేతలు మండిపడ్డారు. కోర్టు ఆదేశాలను గౌరవించి అభ్యర్థులకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు.





ఆంజనేయస్వామి ఆలయం కూల్చడం దారుణం

- టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి జిల్లా: రేణిగుంట మండలం ఆంజనేయపురంలో వేల ఏళ్ల చరిత్ర కలిగిన అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కూల్చివేయడంపై టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప-రేణిగుంట జాతీయ రహదారి 716 విస్తరణలో భాగంగా ఆలయాన్ని తొలగించే చర్యలను భూమన కరుణాకరరెడ్డి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. జాతీయ రహదారి డిజైన్‌లో మార్పులు చేసే అవకాశం ఉన్నప్పటికీ ఆలయాన్ని కూల్చివేయడం కక్ష సాధింపు చర్యగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణ ఇదేనా?

సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్‌కు హిందూ ఆలయాల పరిరక్షణపై ఇదేనా చిత్తశుద్ధి అని భూమన ప్రశ్నించారు. హిందూ ఆలయాల విషయంలో చంద్రబాబు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. పల్లవ రాజుల కాలం నాటి పురాతన ఆలయంగా భావించే ఆంజనేయపురం అభయ ఆంజనేయస్వామి ఆలయంలో అగస్త్య మహాముని, అన్నమయ్య, కంచి చంద్రశేఖర్ స్వామీజీ పూజలు చేసినట్లు భూమన పేర్కొన్నారు. ఇంతటి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న ఆలయాన్ని కూల్చివేయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాన్ని పరిరక్షించే మార్గాలు ఉన్నప్పటికీ వాటిని పరిశీలించకుండా తొలగించడం సరికాదని భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు.

కూటమి నేతల అవినీతిని ఎండగడతాం

- అనంతపురాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తాం: అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం : అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నగరానికి కాపలాదారులుగా ఉంటామని వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. కూటమి నేతల అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ, అనంతపురం అభివృద్ధికి బలమైన ప్రతిపక్షంగా పనిచేస్తామని తెలిపారు. కార్పొరేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా వైయస్ఆర్సీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా ఎన్నికైన రమేష్‌గౌడ్‌తో పాటు 21 మంది కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అనంతపురం నగరంలో ప్రజలకు ప్రశాంతత కరువైందని, ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. మేయర్ రమేష్‌గౌడ్ నాయకత్వంలో నగర అభివృద్ధికి సహకరిస్తూనే ప్రజలకు అన్యాయం జరిగితే బలంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. కౌన్సిల్‌లో సంఖ్యాబలం తక్కువగా ఉన్నప్పటికీ బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉంటామని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనంతపురం నగరంలో రూ.1,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తుచేశారు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల కృషితో ఈ విజయం సాధ్యమైందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మేయర్ రమేష్‌గౌడ్ నాయకత్వంలో 21 మంది కార్పొరేటర్లు ముందుకు సాగుతారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.

Social Buzz









ది ఫైనాన్షియల్ స్టాండర్డ్ ప్రారంభంపై వైయస్ జగన్ అభినందనలు

తాడేపల్లి: ది ఫైనాన్షియల్ స్టాండర్డ్ ప్రారంభంపై వైయస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్‌మోన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంస్థ నుంచి కొత్తగా ప్రారంభం కావటంపై హర్షం. భారతదేశ ఆర్థిక ప్రగతి, అభివృద్ధి ప్రయాణంలో ఈ కొత్త పత్రిక కీలక పాత్ర పోషించాలి. భారత్ వృద్ధి ప్రస్థానం అత్యున్నత శిఖరాలకు చేరుకునే తరుణంలో.. ఈ పత్రిక అత్యున్నత సంపాదకీయ ప్రమాణాలను పాటించాలని కోరుకుంటున్నా. ది ఫైనాన్షియల్ స్టాండర్డ్ ప్రయాణం విజయవంతం కావాలి. టీమ్ మొత్తానికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు'అని పేర్కొన్నారు.



ముమ్మిడివరం వైయస్ఆర్‌సీపీ నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం



ముమ్మిడివరం: నగర పంచాయతీకి నూతనంగా ఎన్నికైన వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధికార ప్రతినిధి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యురాలు కాశీ బాల మునికుమారి నూతన కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముమ్మిడివరం అభివృద్ధికి కృషి చేయాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిపక్షంగా ఉన్నా 'సేవ్ విశాఖ' నినాదంతో పోరాటం ఆపం

- విశాఖ భూములను దోచుకునే రాబందులను అడ్డుకుంటాం

విశాఖపట్నం : జీవీఎంసీ ఎన్నికల్లో పోలింగ్ రోజు ప్రకటించిన ఓట్ల శాతానికి, ఫలితాల తర్వాత అధికారులు వెల్లడించిన ఓట్ల లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటం ఎన్నికల్లో జరిగిన అవకతవకలకు నిదర్శనమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. అధికార కూటమి అక్రమాలతో పీఠం దక్కించుకున్నా, ప్రతిపక్షంగా తాము మాత్రం 'సేవ్ విశాఖ' నినాదంతో నగర ప్రజల తరఫున, విలువైన విశాఖ భూములను కాపాడుకోవడానికి రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలోని వైయస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జీవీఎంసీ కార్పొరేటర్ల అభినందన, దిశానిర్దేశ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తదితరులు పాల్గొని మీడియాతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎవరేమన్నారంటే..

జీవీఎంసీ ఓట్ల లెక్కల్లో భారీ వ్యత్యాసం..



ప్రజాస్వామ్యాన్ని కూనీ చేశారు

కేకే రాజు, వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు

విశాఖ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై గౌరవప్రదమైన ప్రతిపక్షంగా పోరాడాల్సిన బాధ్యత నూతనంగా ఎన్నికైన మన కార్పొరేటర్లపై ఉంది. ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగి, రాష్ట్రానికి ఆర్థిక వెన్నెముకగా నిలిచే సత్తా ఉన్న విశాఖలో కూటమి పార్టీలు అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి.

ఎన్నికల్లో అవకతవకలు జరిగాయి అనడానికి అధికారుల లెక్కలే నిదర్శనం. పోలింగ్ రోజు రాత్రి, మరుసటి రోజు 10 లక్షల 37 వేల ఓట్లు (ముందు 51%, ఆ తర్వాత 55.63%) పోలయ్యాయని అధికారులు ప్రకటించారు. అంటే దాదాపు 48 వేలకు పైగా ఓట్లు అదనంగా ఎలా వచ్చాయి?

గతంలో గీతం సంస్థ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి 32 మంది వైయస్సార్సీపీ కార్పొరేటర్లను సంతలో పశువుల్లా కొనుగోలు చేసి, బెదిరించి దించారు. నేడు కూడా ఉరు పేరు లేని 'ఉర్సా' లాంటి కంపెనీలకు వేల కోట్ల విలువైన భూములను కట్టబెట్టి, కౌన్సిల్ ద్వారా ఆ ఫైళ్లను ఆమోదించుకునేందుకే ఎన్నికల్లో ధన ప్రవాహం సృష్టించారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలకు ప్రజా సమస్యలపై కనీస అవగాహన లేదు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో గెలిచిన మన 13 మంది కార్పొరేటర్లు 120 వార్డుల్లోని ప్రజా సమస్యలపై, గతంలో ప్రతిపాదించిన ఫైళ్ళపై, మౌలిక వసతుల కల్పన కోసం కలిసికట్టుగా పోరాడుతారు.

13 మందే అయినా 30 లక్షల మంది తరఫున వీరోచిత పోరాటం చేస్తాం : గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి

నూతనంగా ఎన్నికైన వైయస్సార్సీపీ కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారానికి వెళ్తున్న సందర్భంగా వారిని సత్కరించి, కౌన్సిల్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశాం. ఎన్నికల ప్రచారంలో మేయర్ అభ్యర్థి సోదరి వరద కళ్యాణి గారు, నేను, ఇతర అభ్యర్థులం ప్రజల్లోకి తీసుకెళ్లిన 'సేవ్ విశాఖ' నినాదంతోనే రేపటి నుంచి కౌన్సిల్‌లోనూ పోరాటం కొనసాగుతుంది. 120 వార్డుల్లో 13 మంది కార్పొరేటర్లే గెలిచినప్పటికీ, విశాఖ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజల తరఫున గళమెత్తేందుకు వారు సిద్ధంగా ఉన్నారు. సంఖ్య తక్కువైనా విశాఖ భవిష్యత్తును కాపాడేందుకు వీరోచిత పోరాటం చేస్తారు. విశాఖ పేరుతో విలువైన భూములను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులను, భూములను దోచి తినే రాబందులను అడ్డుకుని తీరుతాం.

రాబోయే రోజుల్లో ప్రతి కౌన్సిల్ సమావేశానికి ముందు ఒక 'షాడో మీటింగ్' నిర్వహించుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకునే ప్రణాళికలు రచిస్తాం. సీనియర్ల అనుభవం, కొత్తగా గెలిచిన వారి ఉత్సాహం కలగలిపి వైయస్.జగన్ గారి నాయకత్వంలో విశాఖ ప్రజల ప్రయోజనాల కోసం అహర్నిశలు పనిచేస్తారు.



చంద్రగిరిలో నామినేషన్ల తిరస్కరణపై తిరుగుబాటు

- తిరుపతి ఆర్డీఓ కార్యాలయానికి పోటెత్తిన 542 మందికి పైగా అప్పీల్‌దారులు

తిరుపతి జిల్లా: చంద్రగిరి నియోజకవర్గంలో సర్పంచ్, వార్డు అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణపై పెద్ద ఎత్తున అప్పీళ్లు దాఖలయ్యాయి. ఒక్క నియోజకవర్గంలోనే 542 మందికి పైగా అభ్యర్థులు అప్పీల్ చేయడంతో తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద భారీగా బాధిత అభ్యర్థులు తరలివచ్చారు. నామినేషన్ల తిరస్కరణపై ఆర్డీఓ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. న్యాయం కోసం తరలివచ్చిన అభ్యర్థులకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారు. అభ్యర్థులను ఆర్డీఓ కార్యాలయంలోకి పంపిస్తూ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి సహకరించారు. ప్రజాక్షేత్రంలో గెలవలేమనే భయంతో నామినేషన్లను తిరస్కరింపజేసి ఏకగ్రీవాలకు మార్గం సుగమం చేసుకునే కుట్ర జరుగుతోందని వైయస్ఆర్‌సీపీ ఆరోపిస్తోంది. అధికార బలంతో ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒక్క నియోజకవర్గం నుంచే 542 మందికి పైగా అప్పీళ్లు రావడం నామినేషన్ల తిరస్కరణపై నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతోందని పేర్కొంటున్నాయి.

కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

- నామినేషన్ల దశ నుంచే అక్రమాలు
- ఎస్ఈసీకి వైయస్ఆర్‌సీపీ నేతల ఫిర్యాదు

విజయవాడ : పంచాయతీ ఎన్నికల్లో అధికార బలంతో కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి నామినేషన్లు, స్క్రూటినీ, విత్‌డ్రాయల్స్‌లో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేశారు. వైయస్ఆర్‌సీపీ మద్దతు అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, దాడులు, బెదిరింపులు, ఫోర్జరీ సంతకాలతో నామినేషన్ల ఉపసంహరణ, డిక్లరేషన్ ఫామ్‌లో తాళిబొట్టు వివరాల పేరుతో తిరస్కరణ వంటి ఘటనలు జరుగుతున్నాయని ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కల్పలతా రెడ్డి, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

పల్నాడు, కడప, తిరుపతి, చిత్తూరు, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో అభ్యర్థులపై దాడులు, నామినేషన్ పత్రాల చింపివేత, స్క్రూటినీలో వివక్ష కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను సైతం పట్టించుకోవడం లేదని, వెయ్యికి పైగా ఫిర్యాదులు చేసినా ఎస్ఈసీ నుంచి తగిన స్పందన లేదని తెలిపారు.





ప్రజలను ఎదుర్కొని గెలవలేక ఏకగ్రీవాల పేరుతో ప్రతిపక్ష అభ్యర్థులను అడ్డుకుంటున్నారని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. 2029లో వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా సమాధానం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కల్పలతా రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, నలమారు చంద్రశేఖర్ రెడ్డిలతోపాటు పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి, పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.